క్లుప్తంగా

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి


యశ్వంత్

ఏన్కూరు: జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఏన్కూరు మండలం కాలనీ నాచారం గ్రామానికి చెందిన యశ్వంత్ ఎంపిక య్యాడు. ఈ పోటీలు ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు హైదరాబాద్ బాచుపల్లిలో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా యశ్వంత్‌ను డీవైఎస్‌ఓ సునీల్‌రెడ్డి, డీఈఓ సోమశేఖర శర్మ, ఖమ్మం జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు కిస్టఫర్‌బాబు, పీఈటీ శోభన్‌నాయక్ అభినందించారు.

'యూటీఎఫ్' సమావేశాన్ని జయప్రదం చేయండి

మధిర/ఎర్రుపాలెం: నేలకొండపల్లిలో ఫిబ్రవరి 4న నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ జిల్లా విస్తృత కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రీతం, రామకృష్ణలు కోరారు. ఈ సందర్భంగా బుధవారం యూనియన్ మధిర ప్రాంతీయ కార్యాలయంలో వినోద్ రావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అదే విధంగా ఎర్రుపాలెం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆంజనేయులు, మీరాఖాన్, లక్ష్మణరావు, సాంబయ్య, షేక్ రంజాన్, షేక్ నాగూర్ వలీ, వీరయ్య, ఇబ్రహీం, భాస్కరరావు, చెన్నయ్య, రాష్ట్ర నాయకుడు లివింగ్‌స్టన్, నాయకులు పి.గోపాలరావు, కె.రమేష్, ఎంసీఆర్ చంద్రప్రసాద్, పి.నరసింహారావు, రాణి, కవిత, రత్నకుమారి, శైలజ, శివకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రాక్టికల్స్‌పై వర్క్‌షాపు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌పై ప్రయోగ పేరిట వర్క్‌షాపు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యాన సైన్స్ విద్యార్థులకు వివిధ అంశాలపై ప్రాక్టికల్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎస్.వెంకటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, వెంకట్రామయ్య, అధ్యాపకులు వీరన్న, శ్రీనివాస్, శ్రీధర్, రవికుమార్, మురళీ, ప్రభావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ వితరణ

వైరా: వైరా గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో వైరా 6వ వార్డు కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం, ప్రభాకర్‌రావు దంపతులు, లయన్స్ విద్యాట్రస్టు వారి సహకారంతో వైరాకు చెందిన నిరుపేద బీటెక్ విద్యార్థి పానుగంటి శశికిరణ్‌కు ల్యాప్‌టాప్ వితరణ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీజీ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, కిషన్‌రాయ్, పుల్లారావు, మహాలక్ష్మి, గోపి తదితరులు పాల్గొన్నారు.

యువత పోరాడాలి

వైరా: దేశంలో మతసామరస్యాన్ని కాపాడి మతోన్మాదులకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోట ప్రేమ్‌కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు చిత్తారు మురళి అన్నారు. బుధవారం వైరాలోని ఠాగూర్ విద్యాలయాలు, మధు విద్యాలయంలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో నాయకులు విక్రాంత్, వెంకటేష్, సాయి ఫణీంద్ర, రాహుల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణ పనులు అడ్డగింత

కొణిజర్ల: వైరా మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలోని కొణిజర్ల మండలం దిద్దుపూడి గ్రామంలో ఓ ప్రైవేట్ సెల్‌ఫోన్ కంపెనీ వారు నిర్మిస్తున్న సెల్‌ఫోన్ టవర్ నిర్మాణ పనులను స్థానికులు బుధవారం అడ్డుకున్నారు. ఇప్పటికే స్థలం మార్చాలని మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం ఇచ్చామని, టవర్ నిర్మాణం వల్ల తమకు ఇబ్బందులు ఎదురవుతాయని, తక్షణమే పనులు నిలిపేయాలని జేసీబీని వెనక్కి తిప్పి పంపారు. కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

కల్లూరు: ఉపాధ్యాయులంతా విద్యాభివృద్ధికి కృషి చేయాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ వర్లు పేర్కొన్నారు. సోమవారం సెంచరీ టెక్నోస్కూల్ నిర్వహించిన 15వ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో ఉండే టాలెంట్‌ను ప్రోత్సహించి వెలికి తీయాలన్నారు. ఎంఈఓ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులను పోటీ ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఖమ్మం సెంచరీ స్కూల్స్ అధినేత డీవీఎస్ ప్రభాకర్‌రావు, కల్లూరు సెంచరీ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ ఏగుపాటి కృష్ణారావు, డైరెక్టర్ ఏగుపాటి సురేష్, ప్రధానోపాధ్యాయులు ఎండీ బర్కతుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాగితాల్లోనే కమిటీల ప్రగతి

ఉనికి కనిపించని పట్టణ ప్రగతి కమిటీలు

- నామమాత్రంగానే వార్డు కమిటీ సభ్యుల భాగస్వామ్యం
- అధికారులు, ప్రజాప్రతినిధుల హడావుడితోనే సరి
- ఎంపిక ప్రక్రియకు రెండేళ్లు పూర్తి



వైరా మున్సిపాలిటీ కార్యాలయం


వైరా పట్టణ వ్యూ

వైరా: పట్టణాల్లో మౌళిక వసతుల కల్పనలో మార్పులు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పట్టణ ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజల భాగస్వామ్యంతో పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనంతో కళకళలాడేలా ప్రణాళికలు రూపొందించింది. కానీ, ఇది అనుకున్నంత స్థాయిలో ముందుకు సాగడం లేదు. ప్రజల భాగస్వామ్యం పక్కనపెడితే కనీసం వార్డు కమిటీ పాత్ర నామ్‌కే వాస్తేగా మారింది. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిధులు విడుదల చేస్తున్నా... వాటిని దేనికి ఖర్చు చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. జిల్లాల్లో వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీల్లో మొత్తం 65 వార్డులు ఉండగా 3,900 మంది సభ్యులు కమిటీల్లో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే, ఈ కమిటీలన్నీ కాగితాలకే పరిమితం కాగా.. ఎక్కడా ఉనికి కనిపించడం లేదు.

నాలుగు రకాల కమిటీలు...

వార్డుల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం కోసం ప్రజల విస్తృత భాగస్వామ్యాన్ని కోరారు. ప్రతీ వార్డులో నాలుగు రకాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క కమిటీలో 15 మంది చొప్పున నియమించారు. మహిళ, యువజన, సీనియర్ సిటిజన్, ప్రముఖులతో కమిటీలను ఎన్నుకున్నారు. ఈ ఎంపిక ప్రక్రియ గత ఏడాది ఫిబ్రవరిలో ఈ కార్యక్రమానికి ముందే పూర్తిచేయగా.. పట్టణ ప్రగతి ప్రారంభమైనప్పటి నుంచి సభ్యులు పూర్తిస్థాయిలో పాల్గొన్న సందర్భాలు కనిపించడం లేదు.

ఐదు అంశాలపై పర్యవేక్షణ

ప్రభుత్వం తీసుకొచ్చిన మున్సిపల్ కొత్త చట్టంలో కఠిన నిబంధనలు ఉన్నాయి. ఐదు అంశాలపైనే వార్డు కమిటీల తోడ్పాటు తీసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చడం, హరితహారం, తాగు నీటి సరఫరా, పార్కుల అభివృద్ధి, ఆస్తి, నీటి పన్ను వసూళ్లపై వార్డు కమిటీలు సూచనలు, సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కమిటీల్లో చోటు దక్కిన వారికి ఎలాంటి జీతభత్యాలు ఉండవు. కేవలం సేవా దృక్పథంతో పనిచేయాలి.

నిబద్ధతగా పనిచేస్తే...

పట్టణ ప్రగతిలో వార్డు కమిటీ సభ్యుల భాగస్వామ్యం అంతంత మాత్రంగానే మారింది. వారు కౌన్సిలర్ సూచించిన పేర్లనే వార్డు కమిటీల్లో సభ్యులుగా చేర్చారు. వార్డుల్లో ప్రత్యేకాధికారులు, కౌన్సిలర్‌లు, వార్డు కమిటీ సభ్యులు ఆయా వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య, వీధి దీపాలు, తాగునీటి వసతి, నిరక్షరాస్యుల గుర్తింపు వంటి వాటిపై పరిశీలన చేయాలి. వార్డులో చేపట్టాల్సిన పనుల గుర్తించాలి. మున్సిపాలిటీల్లో ప్రజాప్రతినిధులు సైతం వార్డు కమిటీలు చెప్పే వాటికే ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. వార్డు కమిటీలు నిబద్ధతగా పనిచేస్తే వార్డుల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత కూడా పెరిగే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావించింది. కొత్త చట్టాన్ని పక్కాగా అమలు చేస్తే అధికారులు, కాంట్రాక్టర్లు, కౌన్సిలర్ల ఏకపక్ష నిర్ణయాలకు చెక్ పడే అవకాశం ఉంటుంది. సమస్య ప్రాధాన్యతను బట్టి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించి పరిష్కరించాలి కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు. అలాగే పట్టణ ప్రగతి కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు పాల్గొనలేదు. ఏదైనా ప్రముఖుల పర్యటన ఉన్న సమయంలోనే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు హడావుడి చేస్తున్నారు.

జిల్లాల్లో మున్సిపాలిటీలు	03
మొత్తం వార్డులు	65
ఒక్కో కమిటీలో సభ్యులు	60
మొత్తం సభ్యులు	3,900

కమిటీలు పనిచేస్తున్నాయి..



మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డుల్లో పట్టణ అభివృద్ధి కమిటీలు ఉత్సాహంగా పనిచేస్తున్నాయి. ఇప్పటికే పబ్లిక్ టాయ్‌లెట్స్ నిర్మాణం పూర్తి చేశాం. ప్రభుత్వం త్వరలో నిధులు మంజూరి చేయనుంది. పార్కులు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం, సెంటర్ లైటింగ్ పూర్తిస్థాయిలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తాం. నిధులు మంజూరు కాగానే వార్డులలో సమస్యలు పరిష్కరిస్తాం.

– సూతకాని జైపాల్, మున్సిపల్ చైర్మన్, వైరా

కమిటీలు పనిచేసేలా పర్యవేక్షణ



వార్డుల్లోకి వెళ్లినప్పుడు సభ్యులకు వారి సలహాలు, సూచనలు కూడా తీసుకుంటున్నాం. గతంలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 20 వార్డుల్లో విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయడం, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం వంటివి చేపట్టాం. పట్టణ ప్రగతిలో వార్డు సభ్యులు చురుకుగా పనిచేశారు. నిధులు మంజూరైతే పట్టణంలో ఓపెన్ జిమ్, పార్కు పనులు చేపడుతాం. పబ్లిక్ టాయ్‌లెట్స్ నిర్మాణం పూర్తి చేశాం.

– కరుణాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కమిషనర్, వైరా

ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి..

- పట్టణాల్లో మంచినీటి వ్యవస్థను పటిష్టం చేయాలి. ప్రధాన, అంతర్గత రహదారులు పరిస్థితి మెరుగుపరచాలి.
- శ్మశాన వాటికల కోసం స్థలాల ఎంపిక చేయాలి. మురికి తుమ్మచెట్లు పొదలు తొలగించాలి.
- కూరగాయలు, మాంసం మార్కెట్లు ఎన్ని నిర్మించాలో నిర్ణయించి వాటి కోస స్థలాల ఎంపిక చేపట్టాలి. వీధి వ్యాపారులకు స్థలాలు చూపించాలి.
- ఓపెన్ జిమ్‌లు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలి.
- డంపింగ్ యార్డుల కోసం భూములు, స్థలాలు పరిశీలించాలి.
- రద్దీ ప్రాంతాల్లో మూత్రశాలలు ఏర్పాటు చేయాలి. మహిళల కోసం ప్రత్యేక షీ టాయిలెట్స్ నిర్మించాలి.
- పార్కింగ్ స్థలాలు గుర్తించి ఏర్పాటు చేయాల్సి ఉంది.
- పట్టణాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపర్చేదుకు ఒరిగినవి, తుప్పు పట్టినవి, రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలు, పుట్‌పాత్‌లపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి, వేలాడు తున్న తీగలు సరిచేసేలా చొరవ తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.

ఉచిత పశువైద్య శిబిరాలు

మధిరరూరల్: మండలంలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ సేవా పథకంలో భాగంగా నిపుణులైన అధ్యాపక బృందం, పశు వైద్యులు పాల్గొని పశువులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. పశువుల్లో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చికిత్స, ఎంపికైన గ్రామ లబ్ధిదారులకు రాజశ్రీ కోళ్ల పంపిణీ, పాడి రైతులకు ఖనిజ లవణం మిశ్రమ పంపిణీ, చూలు నిర్ధారణ పరీక్షలు, వివిధ రకాల శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. నట్టల నివారణ మందులు, వ్యాధి నివారణ టీకాలు, పశు పోషణ సంరక్షణపై అవగాహన కల్పిస్తారన్నారు. ఫిబ్రవరి 1న సిద్దినేనిగూడెం గ్రామంలో, 2న నాగవరప్పాడు, 3న మల్లవరం, రామచంద్రాపురం, 6న ఖమ్మంపాడు, చిలు కూరు, 7న సిరిపురం, వంగవీడు, రాయపట్నం, దేశినేనిపాలెం గ్రామాల్లో ఈ పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారం


తాగునీటి సంపును పరిశీలిస్తున్న కౌన్సిలర్ కోనా ధనికుమార్

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఉన్న సీపీఎస్ పాఠశాలలో తాగునీటి సమస్య తీరింది. గతంలో ఉన్న పైప్ లైన్ శిథిలావస్థకు చేరి పాఠశాలకు తాగునీరు సరఫరా కావడం లేదు. దీంతో ఆరు నెలలుగా విద్యార్థులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని పల్లపోతు ప్రసాద్ రావు, నరికంటి గోవిందు తదితరులు ఆ వార్డు కౌన్సిలర్ కోనా ధనికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యపై ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులతో పైప్‌లైన్ ఏర్పాటు చేయించి తాగు నీటిని అందించారు. దీంతో విద్యార్థుల దాహార్తి తీరరడంతో విద్యార్థులతో పాటు ఆ ప్రాంత వాసులు కౌన్సిలర్‌కు కతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, తదితరులు

తల్లాడ: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తల్లాడ రైతు వేదికలో బుధవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అదే విధంగా గోపాలపేట గ్రామంలో కమ్యూనిటీ హాల్(లైబ్రరీ అండ్ రీడింగ్ హాల్)ను ప్రారంభించారు. అనంతరం తల్లాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రిలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్‌ను గెలిపించారని, వారి ఆశలను నిజం చేసేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో తల్లాడ తహసీల్దార్ రవికుమార్, మేజర్ పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఎంపీటీసీ దగ్గుల రఘుపతిరెడ్డి, చల్లా తిరుమలాదేవి, కాపా సుధాకర్, దగ్గుల నాగిరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, లక్ష్మీరెడ్డి, గుర్రం శ్రీకాంత్, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, తూము వెంకటనారాయణ, మారెళ్ల మమత, అన్నెం కోటిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఎస్.మోహన్‌రావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విరాళం అందజేత..

సత్తుపల్లిటౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణానికి చెందిన ఇనపనూరి రాధాకృష్ణకు పూదల నేస్తం ఆధ్వర్యంలో రూ.41,124ల విరాళాలను ఎమ్మెల్యే రాగమయి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు దుర్గాప్రసాద్, గండ్ర ఉషశ్రీ, నరేష్, అబీద్ పాషా, భావన్, చైతన్య, కమల్‌పాషా, మానుకోట ప్రసాద్, వజ్రమ్మ, శైలేశ్వరి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యమెందుకు?


మామునూరు ఏఈ శ్రీనివాసరావును ప్రశ్నిస్తున్న సర్పంచ్ పుల్లారెడ్డి

ఎర్రుపాలెం: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని సర్పంచ్‌లు జంగా పుల్లారెడ్డి, శీలం జయలక్ష్మి, యరమల విజయభాస్కరరెడ్డి, ఎంపీటీసీ సూరానేని రామకోటేశ్వరరావు, ఎస్‌కె మస్తాన్‌వలీ, సొసైటీ చైర్మన్లు ముల్పూరి శ్రీనివాసరావు, శెట్టిపల్లి మదన్ రెడ్డి, అనుమోలు సాంబశివరావు మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు గ్రామాల్లో తీగలు వేలాడకుండా చర్యలు తీసుకోవాలని పలుమార్లు తెలిపినా పట్టించుకోరెందుకని మామునూరు ఏఈ శ్రీనివాసరావును ప్రశ్నించారు. భీమవరం నైట్‌హాల్ట్ బస్సు, విజయవాడ నైట్‌హాల్ట్ (శాతవాహన బస్సు) ట్రిప్పులను ఎందుకు రద్దు చేశారని ఆర్టీసీ అధికారి టి.నర్సిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బనిగండ్లపాడు గ్రామంలో గతంలో నిర్మించిన ఇంకుడు గుంతలకు ఇప్పటివరకు బిల్లులు ఎందుకు ఇవ్వలేదని సర్పంచ్ జంగా పుల్లారెడ్డి ఏపీఓ నాగరాజును ప్రశ్నించారు. కాల్వల్లో పూడిక తీత పనులు, ఆక్రమణలు, ఎంపీటీసీ రామకోటేశ్వరరావు, జెడ్పీటీసీ శీలం కవిత.. ఏఈ సుచిత్రపై మండిపడ్డారు. ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఉషాశారద, సూపరింటెండెంట్ ఏ.వెంకటేశ్వరరెడ్డి, ఏఓ కె.విజయభాస్కరరెడ్డి, ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ, ఏపీఓ కె.వెంకటేశ్వర్లు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

వైరా: రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించాలని కోరుతూ.. బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గండగలపాడు రైతులు వైరా తహసీల్దార్ కేవీ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడారు. రైతుల వద్ద వానాకాలం పంట ధాన్యం కొనుగోలు చేసిన మార్క్‌ఫెడ్ అధికారులు 50 రోజులు దాటినప్పటికీ బిల్లులు రైతుల ఎకౌంట్లో వేయలేదన్నారు. దీంతో స్పందించిన తహసీల్దార్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కిలారు శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, కామినేని రవి, చిత్తారు మురళి, కృష్ణ, రామయ్య, కొండలరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ


ప్రజావేదిక నిర్వహిస్తున్న అడిషనల్ డీఆర్డీఓ శిరీష

ఏన్కూరు: 2022–23లో చేపట్టిన ఉపాధిహామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ మాయన్‌సింగ్, అడిషన్ డీఆర్డీఓ శిరీష, ఎంపీపీ అరెం వరలక్ష్మి, ఎంపీడీఓ వేణుమాదవ్, సీఆర్పీ రమేష్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధిహామీ టీఏలు నిర్లక్షంగా ఉన్నారన్నారు. కనీసం ఎస్టిమేషన్ కాపీలు లేకుండా పనులు నిర్వహిస్తున్నారని, మస్టర్ల నిర్వహణ, కొలతలు, మొక్కల నిర్వహణ తదితర లోపాలు ఉన్నాయని, రూ.43 వేలు జరిమానా విధించి, రూ.43,700 రికవరీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సదానందరావు


సదానందరావు


పెనుబల్లి: ఐఎన్‌టీయూసీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెనుబల్లి మండలానికి చెందిన కర్రి సదానందరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంజీవరెడ్డి భవన్‌లో ఖమ్మం జిల్లా ఐఎన్‌టీయూసీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణా ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జలీల్ , జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు సమక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం ఫీడర్‌లో, పుణ్యపురం ఫీడర్‌లో గురువారం విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈలు రాజేష్, సుందర్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఫీడర్ పరిధిలోని గ్రామాలకు చెందిన వినియోగదారులు అంతరాయానికి సహకరించాలన్నారు.

ఏన్కూరు: మండల కేంద్రంలో విద్యుత్ అంతరాయం విధిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ యం.ఉమాకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్‌కోత విధిస్తున్నట్లు తెలిపారు. చెట్టుకొట్టే కార్యక్రమం వలన విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

దరఖాస్తు చేసుకోండి


మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి

సత్తుపల్లిటౌన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం అర్హులైన ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలని కల్లూరు ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 6 వరకు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, కల్లూరు తహసీల్దార్లు యోగీశ్వరరావు, సాంబశివుడు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు రగ్గులు పంపిణీ

కారేపల్లి: మండలంలోని మాణిక్యారం, చీమలపాడు గ్రామాల్లో ఉంటున్న 50మంది వలస కూలీలకు బుధవారం కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అటవీప్రాంతంలో డేరాలు వేసుకొని జీవిస్తున్న వలస కూలీలు, చలి తీవ్రతకు ఇబ్బందులు పడుతుండడంతో రగ్గులు పంపిణీ చేశామని తెలిపారు.

జీపీ ప్రత్యేక అధికారులకు సహకరించాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్

కారేపల్లి/పెనుబల్లి: రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. కాగా.. మండలంలోని పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమించామని, ప్రజలు ప్రత్యేక అధికారుల పాలనకు సహకరించాలని తహసీల్దార్లు సురేష్ కుమార్, జి.ప్రతాప్, కల్లూరు డీఎల్పీఓ ప్రభాకర్‌రావు, ఎంపీఈఓ కిషోర్, ఎంపీడీఓ చంద్రశేఖర్‌లు తెలిపారు. బుధవారం కారేపల్లి, పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో వారు సమావేశమై అవగాహన కల్పించారు. మండలంలో పెద్ద గ్రామ పంచాయతీలుగా ఉన్న సింగరేణి, భాగ్యనగర్‌తండా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా ఎంపీడీఓ చంద్రోశేఖర్, తహసీల్దార్ సురేష్ కుమారులు నియమించబడ్డారు. ఈ సమావేశంలో ఎంఈఓ జయరాజు, ఏఓ కె.ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు వీడ్కోలు సన్మానం


వేంసూరు: రాయుడుపాలెంలో సర్పంచ్ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం


వైరారూరల్: స్టేజీపినపాకలో సర్పంచ్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం


చింతకాని: పాతర్లపాడులో గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

సత్తుపల్లిరూరల్/ వేంసూరు/ తల్లాడ/ కల్లూరురూరల్: సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలంలోని సర్పంచ్‌ల పదవీ కాలం నేటితో ముగియటంతో ఎంపీపీ దొడ్డా హైమావతి అధ్యక్షతన బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 21 పంచాయతీల సర్పంచ్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా వేంసూరులో గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, గ్రామదీపికలు.. సర్పంచ్‌లను సన్మానించారు. తల్లాడ మండలంలో పలు గ్రామాల సర్పంచులు మమత, మోహన్‌రావు, కవిత, స్వరాజ్యం, సంధ్యారాణిలను బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి శాలువాలతో సన్మానించారు. కల్లూరురూరల్ మండలంలో ఎంపీపీ బీరవెల్లి రఘు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, డీటీ బాబ్జి ప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, చెన్నూరు సొసైటీ అధ్యక్షుడు పాలెపు రామారావు తదితరులు సర్పంచ్‌ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రామారావు, ఎంపీడీఓ జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం/చింతకాని/ముదిగొండ: మండలంలోని మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్పంచ్‌ల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ హాజరైయ్యారు. అనంతరం ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ కవిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ ఉషాశారద, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, అధికారులతో కలిసి సర్పంచ్‌లను శాలువలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా చింతకాని మండలంలోని పాతర్లపాడు, నాగులవంచ, లచ్చగూడెం పంచాయతీల్లో పంచాయతీ పలకవర్గ సభ్యులకు బుధవారం సన్మానించారు. ముదిగొండ మండలంలోని మేడిపల్లిలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో పాటు పాలకవర్గ సభ్యులను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భాగం వేణు, జూనియర్ అసిస్టెంట్ వెంకటరత్నం, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, గ్రామసర్పంచ్‌లు పిచ్చయ్య, నాగమణి, ఝాన్సీ, ఉపసర్పంచ్‌లు శ్రీనివాసరావు, వినోద, సైదేశ్వరరావు, ఎంపీటీసీ ప్రసాద్‌రావు, నాగరత్నం, సరోజిని, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ రమేష్, మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్, మండల వ్యవసాయాధికారి నాగయ్య, ఈజీఎస్ ఏపీఓ కోటయ్య, ముదిగొండ మండలంలోని ఎంపీపీ హరిప్రసాద్, మేడేపల్లి సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ అశోక్‌కుమార్, ఏఓ రాధ, ఏఈలు విజయరాజు, శ్రీనివాసరావు, వెంకటకృష్ణ, సర్పంచ్ సామినేని రమేష్, ఉపసర్పంచ్ బయ్యం రమేష్, వార్డు సభ్యులు జూలకంటి సంజీవరెడ్డి, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైరారూరల్/కారేపల్లి: మండలంలోని రెబ్బవరం గ్రామంలో నూతన పంచాయతీ భవనాన్ని బుధవారం సర్పంచ్ సాదం రామారావు ప్రారంభించారు. అనంతరం పంచాయతీ పాలకవర్గం ముగిసిన సందర్భంగా సర్పంచ్ సాదం రామారావు దంపతులను ఘనంగా సన్మానించారు. అలాగే స్టేజీపినపాకలో మొదటి పంచాయతీ పాలకవర్గం ముగిసిన నేపథ్యాన పాలకవర్గం సభ్యులు సర్పంచ్ దేవరకొండ పుల్లాంరాజు దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా కారేపల్లి మండలంలోని ఎర్రబోడు గ్రామ పంచాయతీ సర్పంచ్ సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు.